# కథలు తినే జడల భూతం

అక్బర్ - బీర్బల్, నసీరుద్దీన్ కథలు



జి.వి.ఎల్. నరసింహారావు

**KATHALU TINE JADALA BHOOTHAM** ***- G.V.L. Narasimha Rao***

ప్రచురణ నెం. : 2350/592

ప్రతులు : 1000

ప్రథమ ముద్రణ : ఏప్రిల్, 2016

లోపలి బొమ్మలు : వెంకట్

**© విశాలాంధ్ర ప్రచురణాలయం, విజయవాడ.**

**వెల : ₹ 100/-**

**ప్రతులకు**

**విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్**
33-22-2, చంద్రం బిల్డింగ్స్
చుట్టుగుంట, విజయవాడ-520004
ఫోన్ : 0866-2430302
Email : vphpublish@gmail.com

**విశాలాంధ్ర బుక్‌హౌస్**
విజయవాడ, విశాఖపట్నం,
అనంతపురం, గుంటూరు
తిరుపతి, కాకినాడ, ఒంగోలు
శ్రీకాకుళం, కడప, విజయనగరం

**హెచ్చరిక :** ఈ పుస్తకంలో ఏ భాగాన్నైనా పూర్తిగా కానీ, పాక్షికంగా కానీ కాపీరైట్ హక్కు కలిగినవారి నుండి లేక ప్రచురణకర్తల నుండి ముందుగా రాతపూర్వక అనుమతి పొందకుండా ఏ రూపంగా వాడుకున్నా కాపీరైట్ చట్టరీత్యా నేరం.

**ముద్రణ : విశాలాంధ్ర విజ్ఞాన సమితి ముద్రణాలయం - విజయవాడ**

# కథా క్రమం


| | | |
|---|---|---|
| 1. | కథలు తినే జడల భూతం | 5 |
| 2. | చక్రవర్తినే శాసించిన బీర్బల్ | 15 |
| 3. | గుండు గీయిస్తే, తేలుద్ది లెక్క! | 17 |
| 4. | అయిదేళ్ళ పసివాడుగా బీర్బల్! | 20 |
| 5. | జ్ఞాని బీర్బల్ ! | 23 |
| 6. | ఒంటెకు ఆ వంకరలు ఏల ? | 26 |
| 7. | చావు కబురు చల్లగా... | 28 |
| 8. | అరచేతిలో వెంట్రుకలు ఏమయ్యాయి? | 30 |
| 9. | మూర్ఖాతి మూర్ఖ చక్రవర్తి | 32 |
| 10. | కరవాలం ఖరీదు | 34 |
| 11. | గడ్డాల బేరం | 37 |
| 12. | కథలూరు దొర చతుర్లు, చమత్కారాలు | 41 |
| 13. | పాదంలో పుండు | 50 |
| 14. | ఎలుగుబంటి వేట! | 52 |
| 15. | సులభ పరిష్కారం | 54 |
| 16. | తిక్క ప్రశ్నకు తలతిక్క జవాబు! | 56 |
| 17. | చోరీ చేసిన దొంగదే దోషం! | 57 |
| 18. | ముల్లా గణిత మేధావితనం | 59 |
| 19. | కొత్త చోటు | 60 |
| 20. | వారంలోపే పుట్టిన బిడ్డ ! | 61 |
| 21. | తెలివిలేని దొంగ కాకి | 62 |
| 22. | అద్దరేతిరి మద్దెల దరువు | 64 |
| 23. | దప్పికేసి తందనాలు | 65 |

| | | |
|---|---|---|
| 24. | తమాషా పంటలు ! | 67 |
| 25. | ఆవలిగట్టు | 69 |
| 26. | రెక్కల మేక - రాబందు | 70 |
| 27. | పోప్‌తో ముల్లా వాగ్యుద్ధం | 71 |
| 28. | పండితుడికి ముల్లా పాఠం | 74 |
| 29. | కీడులో మేలెంచు! | 76 |
| 30. | సరికి సరి | 78 |
| 31 | శకునాలూ - భయాలు! | 80 |
| 32. | ముల్లాను తెగ దంచిన బేగం సాహెబా | 82 |
| 33. | మార్పు మంచిది | 84 |
| 34. | సలహా, సొమ్ము కాదు! | 86 |
| 35. | ఆపదలో పడ్డ ఆ మనిషి ఎవరు...? | 88 |
| 36. | తిరుగుబోతు పెళ్ళాం | 89 |
| 37. | విందు ముచ్చట | 90 |
| 38. | నిర్మాణ కుశలత | 92 |
| 39. | న్యాయ మీమాంస | 94 |
| 40. | దేవుడి దయవల్ల వచ్చింది నీ మొగుడే...! | 95 |
| 41. | గాడిద పారిపోయింది, నయం దానిమీద నేను లేను! | 97 |
| 42. | ముల్లాగారి మతిమరుపు | 98 |
| 43. | ఎరువు సొమ్ము పరువుకు చేటు | 99 |
| 44. | వెల్తురు చూసి అమ్మ కడుపులోంచి బిడ్డల వలస | 100 |
| 45. | సతీ శోకం | 102 |
| 46. | తెలివితక్కువ గాడిద బుద్ధి! | 103 |
| 47. | గొలుసు కట్టు కోడి కూర | 105 |
| 48. | ఏమీ లేదు - అందులో ఉంది అదే...! | 108 |
| 49. | 'మర్యాద నేర్చుకో' | 110 |
| 50. | తిండిలో తిరకాసు ! | 112 |
| 51. | ముల్లా నసీరుద్దీన్ మెరుపులు | 114 |

# కథలు తినే జడల భూతం



ఒక కాలంలో ముగ్గురు ప్రాణ స్నేహితులు ఉండేవారు. సుబ్బిశెట్టి, రంగనాయుడు, రామన్న చౌదరి వాళ్ళ పేర్లు.

ముగ్గురూ తెలివితేటలూ, సమయస్ఫూర్తి కలవారే. కలిసి ధాన్యం వ్యాపారం చేయాలి అనుకున్నారు. తమ నిజాయితీ, నమ్మకమే పెట్టుబడిగా పొరుగూళ్ళకు వెళ్ళి పంటకాలంలోనే రైతుల వద్ద ధాన్యం బేరాలు మాట్లాడుకునేవారు. పట్టణంలో లాభానికి మారుబేరాలు కుదిర్చుకుని వ్యాపారం చేసేవాళ్ళు.

ఓ రోజు ముగ్గురూ చద్ది మూటలు కట్టుకుని పొరుగూరు బయలుదేరారు. దారిలో కారడివి ఉంది. అందులో ఎన్ని వందల ఏళ్ళనాటిదో ఓ పెద్ద చింతమాను కనిపించింది. ఆ చెట్టు కింద కూర్చుని చద్ది మూటలు విప్పి కబుర్లు చెప్పుకుంటూ భోజనాలు చేయసాగారు.

సుబ్బిశెట్టి భార్య పెరుగన్నంతో పెద్ద పెద్ద ఆవకాయ పచ్చడి ముద్దలు కట్టి పంపింది. రంగయ్య నాయుడు మూటలో పొడి అన్నం ఉంది. రామయ్య చౌదరి మూటలో పండు మిరపకాయతో చేసిన కొరివి పచ్చడి అన్నం ఉంది. ముగ్గురూ కబుర్లు చెప్పుకుంటూ ముందుగా కొరివి పచ్చడి, తరువాత ఊరగాయ అన్నంతో చేసిన పెద్ద పెద్ద ముద్దలు పక్కన పెట్టుకుని తినసాగారు. అయితే వాళ్ళకు తెలియని సంగతి ఒకటి ఉంది. ఆ చింత చెట్టును ఆశ్రయించుకుని భయంకరమయిన జడల భూతం ఒకటి చిరకాలంగా కాపురం ఉంటూ ఉంది.

ఆ భూతం మనుషులను ఆవహించి నానా తిప్పలు పెట్టే రకం అల్లరి భూతం కాదు. మనుషులను కరకర నమిలి తినేసే దానవ జాతికి చెందినది. ఆవకాయ, కొరివి పచ్చడి కలిపిన అన్నం ముద్దల సువాసన, వాటితో కలిపి పెరుగన్నం వాసనలు చెట్టు కొమ్మమీద ఆదమరచి నిద్రపోతున్న భూతం ముక్కులకు సోకి నిద్ర లేచింది. నిద్రలేస్తూనే కళ్ళు చెదిరే పెద్ద పెద్ద ఆవకాయ అన్నం ముద్దలు దాని కళ్ళబడినాయి. వాటిని చూసి 'ఆకలి ఆకలి!' అంటూ వాళ్ళ ముందు నిలబడి కళ్ళెర్ర చేసింది. నిప్పుకణికల్లా మెరుస్తున్న ఆ కళ్ళూ, ఒళ్ళంతా జడలుకట్టి ఉన్న రోమాలు. జడలు భూతం ఆకారం చూసి ముగ్గురి ప్రాణాలూ కడట్టినాయి. గజగజ వణుకుతూ ఆకలి కాబోలు అని, వాళ్ళు తలో ముద్ద తీసి భూతం చేతిలో పెట్టారు. భూతం ఆ ముద్దలు మింగి, "పెట్టర్రా వహ్వా భేషయిన భోజనం రా బుడతలూ! ఈ ముద్దలు నా ఆకలిని తట్టి లేపాయి. అంతే కాని ఆకలి తీరలేదు. ఆకలి యిప్పుడు మరింత బాధిస్తూ ఉంది. నా ఆకలి తీరాలంటే ఇవి చాలవురా మిమ్మల్ని కూడా చంపి వాటితో కమ్మగా నంజుకు తింటాను" అంటూ వికటంగా నవ్వి కౄరంగా చూస్తూ వాళ్ళవేపు అడుగులు వేసింది. మిత్రులు ముగ్గురూ గజగజ వణికిపోతూ భూతం పాదాలమీద పడ్డారు.

"భూతంబాబూ! ఏదో చిల్లర యాపారం చేసుకుని పెళ్ళాం బిడ్డలను పోషించుకునే వాళ్ళం. నువు మిమ్మల్ని చంపి తింటే మా పెళ్ళాలూ పిల్లలు ఆకలికి మాడిపోతారు. వాళ్ళ ఉసురు నీకు తగులుతుంది. దయచూపి నీ ఆకలి తీరే మరో మార్గం చూసుకుని మమ్ములను ప్రాణాలతో వదిలి పెట్టు" అని ప్రార్థించారు.

ఆ మాటలకు భూతం –

"అయితే నాకు ఆకలి తెలియకుండా మీరు కథలూ, కబుర్లూ చెబుతూ కూచోండి. అవంటే నేను చెవి కోసుకుంటాను. సంధ్యా సమయం అయినకొద్దీ నా ఈ ఆకలి దానికదే తగ్గిపోతుంది. అందువల్ల మీ ప్రాణాలు దక్కాలీ అంటే సాయంకాలం వరకూ మీరు నాకు కథలు వినిపించి తీరాలిసిందే. అన్నట్టు మీకు కథలు వచ్చా... నాకు తనివి తీరా కథలు చెబితే చాలు మిమ్మల్ని వదిలేస్తాను" అంది.

సుబ్బిశెట్టి చెప్పాడు. "అలాగే, అంతకంటేనా అయితే కూచుని సావధానంగా యినండి దొరా కథ మొదలేస్తాం."

"కాదు ముందుగా నేను మీకు కొన్ని చిక్కు ప్రశ్నలు వేస్తాను. అంటే మీ మానవులు వేసుకునే పొడుపు కథలు లాటివి అన్నమాట, సరేనా? నా ప్రతి పశ్నకూ 'విడుపు' కథ రూపంలో ఉండాలి!"

"ఓ పొడుపు కథలు వేయటంలోనూ, విప్పటంలోనూ మేము దిట్టలం, అడుగు. ముందుగా నువు వేసే చిక్కుప్రశ్న ఏమిటో యిప్పుడే మొదలెట్టు" అంటూ తొందరచేశాడు రంగయ్య నాయుడు.

"భళరా నీ సాహసం నచ్చింది" అంటూ భూతం అతనివేపు మెచ్చుకోలుగా చూసింది.

"అయితే విను, లోకంలో ఎన్నెన్నో పట్టణాలూ, బస్తీలు ఉన్నాయి. అన్నిటిలోనూ లెక్కలేనన్ని వీధులు, రహదారులు ఉంటాయి కదా.

ఆ వీధులు రహదారులు తిన్నగా సరాసరి పోవటానికే కాదు, ఎవరి గమ్యం వారు చేరటానికి అనువుగా మలుపులు వంకరలు కూడా తిరిగి ఉంటాయి. ప్రజలు ఆ మలుపులను బట్టే తమ గమ్యానికి చేరాలి, అవునా...?"

"అవును."

"అయితే లోకంలో ఉన్న ఆ మలుపులు మొత్తం ఎన్ని? ఈ లెక్క చెప్పు ముందు."

సుబ్బిశెట్టి నవ్వుకుని అన్నాడు.

"చెబుతాను. వీధులు, రహదారులు ఎన్ని ఉన్నా వాటికి ఉండే మలుపులూ వంకరలు రెండే రెండు. ఒకటి కుడికి, రెండోది ఎడమకు, అంతే."

భూతం అవాక్కయ్యింది. చెవి నలుపుకుంది, తల గోక్కుంది.

"ఎలా, అదీ చెప్పు?"

"ఓస్ యిది కూడా తెలియదా? ఏ వీధికి అయినా కుడిపక్కకు తిరిగే మలుపులూ, ఎడమవేపు తిరిగే మలుపులు, అలా రెండే మలుపులు ఉంటాయి. కుడి, ఎడమ మలుపులు."

"సెభాష్ శెట్టీ సెభాష్... అంత తేలిగ్గా ఎలా చెప్పగలిగావురా?"

"ఏముందీ, మా దేశాన్ని 1600 ఏళ్ళ కిందట ఏలిన అక్బరు చక్రవర్తి ఆస్థానంలో పని చేసిన మంత్రి రాజా బీర్బల్ ఈ ప్రశ్నకు ఎప్పుడో జవాబు చెప్పాడు. దానినే నేను నీకు చెప్పాను."

భూతం క్షణం ఆలోచించి అంది. "సరే తెలివిగా ఎవడో చెప్పిన జవాబు చెప్పి తప్పించుకున్నావ్‌లే ఈసారికి. మరి ఇది చెప్పు..."

"మిణుకు మిణుకుమంటూ ఆకాశంలో మనకు లెక్కలేనన్ని తారలు (నక్షత్రాలు) కనిపిస్తాయి. మొత్తం అవి అన్నీ కలిసి ఎన్ని?"

"మా సరుకులు మోసే గుర్రం అదుగో చెట్టు వెనక కట్టేసి ఉంది. ఆకాశంలో మెరిసే తారలు అన్నీ కలిసి మా గుర్రం తలమీద ఎన్ని వెంట్రుకలు ఉన్నాయో సరిగా అన్నే ఉన్నాయి! కావాలంటే చెట్టు వెనక్కు వెళ్ళి పీకి లెక్కేసుకో."

"ఇది ఎవరు చెప్పారు మీకు" భూతం నివ్వెరపోయి అడిగింది.

"ఇది కూడా చక్రవర్తికి మా రాజా బీర్బల్ చెప్పిన జవాబే."



“భేష్ సుబ్బిశెట్టీ యిప్పటికి ఇవి చెప్పి తప్పించుకున్నావ్. కాని నేను ప్రశ్నలు అడగటం అయిపోయాక నువు నా ఆకలి తీరా బీర్బల్ కథలూ, ఇంకా నా కుతి తీరా అలాటి మరెన్నో కథలూ చెప్పి బయటపడు!”

“అలాగే, భూతదేవరా మా కథలు విని మమ్మలను వదిలేస్తే అదే చాలు!”

“సరే ఇంకో ప్రశ్న వేస్తున్నాను చెప్పి చావండి!

“కిందటి ఏడాది మా భూతాలలో ఒక బుడ్డ భూతాన్ని ‘బుడ్డిగా నీ వయసు ఎంతరా?’ అని అడిగాను. దానికి ఆ బుడ్డ భూతం “మా తమ్ముడు భూతంకన్నా నేను నాలుగేళ్ళు పెద్ద వాడిని” అని చెప్పింది. ఈ మధ్య అంటే, ఈ ఏడాది మళ్ళీ అదే ప్రశ్న అడిగాను ‘బుడ్డ భూతమా, నీ వయసు ఎంత?’ అని. “మా తమ్ముడు కన్నా అయిదు ఏళ్ళు పెద్దవాడినిలే” అని నవ్వి నిర్లక్ష్యంగా వెళ్ళిపోయింది. “వాడికి అబద్ధం ఆడటం చేతకాదు అని నా నమ్మకం. మరి అలా తేడా ఎందుకు చెప్పాడు?”

"భూతంగారూ అతడు అబద్ధం అనుకుని చెప్పలేదు. కిందటి ఏడాదికీ యిప్పటికీ మధ్య ఒక ఏడాది గడిచింది కదా! మధ్యలో గడిచిన ఈ ఏడాది కాలాన్నీ కలిపి కూడి మీకు ఇప్పుడు తమ్ముడికన్నా అయిదేళ్ళు పెద్దవాడిని అని చెప్పాడు. అతడు చెప్పటంలో నిజాయతీ ఉంది. కాని తేడా అతని లెక్కలోనే ఉంది! అంటే లెక్కల్లో ఆ భూతం వెనుకబడిందన్న మాట!"

జడల భూతం ఈ సమాధానం విని నోరు వెళ్ళబెట్టింది.

"ఇది ఎవరు చెప్పారు మీకు? ఇది కూడా ఆ బీరుబలుడుగాడే చెప్పాడా ఏమిటి?"

"కాదు. ప్రపంచ ప్రఖ్యాతి చెందిన వేదాంతి, తత్వవేత్త, గొప్ప చతురుడు, కొంటె కోణంగి అయిన ముల్లా నసీరుద్దీన్ కథల్లో ఈ ప్రశ్నకు జవాబు ఉంది. అదే నీకు చెప్పాను" అన్నాడు రంగయ్య నాయుడు.

జడల భూతం జుత్తు పీక్కుని అంది.

"ఇస్సీ! నేను ఏది అడిగినా మీరు యిట్టే సమాధానాలు చెప్పేస్తూ ఉన్నారు. నా ప్రశ్నలు అయ్యాక మీరు చెప్పాలిసివచ్చే కథల్లో ఈ ముల్లా నసీరుద్దీనూ, బీరుబలుడు కథలు కూడా కలిపి చెప్పి తగలడండి!"

"అలాగే భూతదేవరా!" సుబ్బిశెట్టి హామీ ఇచ్చాడు.

"అయితే యిది వినండి. మీరు అనే ఆ బీర్బల్‌గాడికి పొడుపు కథలు వెయ్యటం, విప్పటం కూడా వచ్చా?"

"వచ్చు. మచ్చుకు కొన్ని చెబుతాం వినండి." రామన్న చౌదరి చెప్పటం మొదలెట్టాడు.

పుచ్చ పువ్వులాటి ఓ వెన్నెల రాత్రి మా అక్బరు చక్రవర్తి, రాజా బీర్బల్‌తో కలిసి ఉద్యానవనంలో నీటి కొలను పక్కన కూచుని ఉన్నారు.

పగలు అంతా రాచకార్యాలతో విసుగెత్తి ఉన్న చక్రవర్తి ఉల్లాసంగా సేదతీరుతూ ఉన్న వేళ అది.

చక్రవర్తి ఉన్నట్టుండి బీర్బల్‌వేపు తిరిగి అన్నాడు.

"రాజా బీర్బల్... మనం కాస్సేపు పొడుపు కథలు వేసుకుని వినోదిద్దామా...? మొదట నేనే వేస్తాను మీరు విప్పండి. మానవ జీవితంలోకి తాపీగా వచ్చి, తొందరగా వెళ్ళిపోయే అతిథులు ఎవరు?"

"మన నోటిలోని పళ్ళు హుజూర్!"

"అచ్చా, ఇద్దరు ఆత్మ బంధువులు ఉన్నారు. ఇద్దరి రంగూ ఒకటే అయినా మనం ఒకరి గొంతు వినటానికే  ఇష్టపడం కాని మరొకరి గొంతు అంటే పడిచస్తాం, వారెవరు?"

"కాకి, కోయిల జహాపనా! కాకి కూత కర్ణకఠోరంగా ఉంటుంది. అందువల్ల వినటానికి ఇష్టపడం కాని కోయిల పాట కమ్మగా వినసొంపుగా ఉంటుంది. అందరూ ఇష్టపడతారు. దానిని కవ్వించి మళ్ళీ మళ్ళీ పాడించుకుని కూడా వింటారు."

"సరే, బీర్బల్ నీరు, వెలుతురూ లేకుండా పెరిగేది ఏది?"

"చెబుతాను, ముందు ఇది చెప్పండి ప్రభూ! ఓ చెట్టు ఉంది దానికి నీళ్ళు అక్కరలేదు. ఎండా అక్కరలేదు. వేళ్ళు లేవు, కొమ్మలూ లేవు. అయినా అది పూలు విరబూస్తుంది. అన్ని పూలు పూసినా ఒక్క కాయా కాయదు. ఆ చెట్టు ఏది?"

ఆ ప్రశ్నకు అవాక్కయ్యాడు అక్బరు. తన ప్రశ్నకు జవాబు చెప్పటానికి బదులు బీర్బల్ తననే ప్రశ్నిస్తూ ఉన్నాడు. అక్బరు సాలోచనగా పైకి ఆకాశం వేపు చూసాడు.

ఆ అవకాశం తీసుకుని బీర్బల్ అన్నాడు.

"అవును ప్రభూ, మీ ప్రశ్నకు జవాబు ఆకాశం" అన్నాడు బీర్బల్!

అక్బరు అన్నాడు. "నువు చెప్పిన చెట్టు ఆకాశం. నిజంగా అది అద్భుతమయినది. ఆకాశం అనే ఆ చెట్టున కోకొల్లలుగా పూచే పూలే నక్షత్రాలు. అవి ఎన్నటికీ ఎండిపోవు, వాడిపోవు. రాలిపోవు. ఆకాశం అనే ఆ చెట్టు ఎండ, నీరు లేకుండానే పెరుగుతుంది. ఒక్క కాయా కాయదు కూడా. అవునా?"

"నిజం ప్రభూ!" బీర్బల్ ఒప్పుకున్నాడు.

"కానివ్వండిరా, ఆ బీరుబలుడు కథలు యింకా యింకా చెప్పండి." జడల భూతం ఆకలిగా, ఆరాటంగా అంది.

"అయితే వినండి" – రంగనాయుడు అన్నాడు.

బీర్బల్ చాలా తెలివైనవాడు. సమయస్ఫూర్తీ, హాస్య చతురత కలిగినవాడు. ఎన్నెన్నో చిక్కు సమస్యలనూ, కష్టమయిన ప్రశ్నలనూ ఆయన ఇట్టే పరిష్కరించేసేవాడు.

పాదుషా ఒకరోజు నిండుకొలువులో సభ ముందు ఒక ప్రశ్న ఉంచాడు.

"ప్రపంచంలోకెల్లా మేలయిన పువ్వు ఏది?"

ఎవ్వరూ చెప్పలేకపోయారు. చక్రవర్తి బీర్బల్ వైపు చూశాడు.

బీర్బల్ లేచి అన్నాడు.

"ఈ ప్రశ్నలాగానే ఆ పూవు కూడా చాలా చిన్నది ప్రభూ!" తన ప్రశ్నను అంత తేలిగ్గా తీసి పారేసినందుకు పాదుషా నొచ్చుకుని అన్నాడు.

"ఏమిటది...?"

"అది పత్తిపువ్వు ప్రభూ!"

"ఎలా? చెప్పు?"

"అది కూడా చెప్పాలా ప్రభూ. మీరు, నేను, ఆడ, మగ తేడా లేకుండా ప్రపంచంలో ప్రజలందరూ ధరించే వస్త్రాలు ఆ పూవు వలన వచ్చినవే. మానవ నాగరికతకే ఆధారమయిన ఆ పూవును మించిన పూవు మరొకటి లేదు". అక్బరు మెచ్చుకుని బీర్బల్‌ను ఘనంగా సత్కరించాడు.

మరో రోజు అక్బరు ఒక గీత గీచి అన్నాడు. "ముట్టుకోకుండా చెరపకుండా ఈ గీతను చిన్నది చేయాలి, ఎవరు చేయగలరు?"

సభికులందరూ ముఖాలు చూసుకున్నారు. ఎవరికీ ఏమీ తోచలేదు. అక్బరు బీర్బల్‌ను చూసి ప్రశ్నించాడు.

"రాజా బీర్బల్?"

"చేయగలను ప్రభూ..."

బీర్బల్ లేచి పాదుషా ముందుకు వచ్చి సలాం చేసాడు. ఆ గీత పక్కనే మరో పెద్ద గీత గీచాడు. సభికులందరూ అది చూసి "నిజమే చెరపకండా, ముట్టకుండా మొదటి గీత ఇపుడు చిన్నదయిపోయింది" అన్నారు.

అక్బరు, బీర్బల్ వంక మెచ్చుకోలుగా చూసి అన్నాడు. "బీర్బల్! ఎన్నో ఏళ్ళ నుంచి మిమ్మో ప్రశ్న అడగాలి అనిపిస్తూ ఉంది."

"ఏమిటది ప్రభూ!"

"ప్రపంచంలోకెల్లా అతి మర్యాదస్తుడూ, సిగ్గుమాలినవాడు, అమిత పిరికి, అతి తెంపరి, మహామొండి అలాగే అమిత సహనమూ అత్యంత సాహసమూ ఈ గుణాలు అన్నీ కలగలసిన మనిషిని చూడాలని వుంది."

"అలాగే ప్రభూ! దానిదేముంది? రేపే సభలో అలాటి మనిషిని ప్రవేశపెడతాను".

అందరూ ఇక బీర్బల్ పని అయిపోయినట్టే అనుకున్నారు. 'తెల్లారేలోగా అన్నీ కలిసి ఉన్న అలాటి మనిషిని వెదికి పట్టుకురావటం సాధ్యమా?' అని గుసగుసలు పోయారు.

మరునాడు బీర్బల్ మామూలుగా వచ్చాడు. అతని వెనుక బురఖా మనిషి ఒకరు ఉన్నారు. అక్బరు ఆదేశించిన మీదట ఆ మనిషి బురఖాను తొలగించారు.

ఆమె ఒక స్త్రీ!

"ఏమిటి బీర్బల్ నన్ను ఆట పట్టిస్తున్నావా? అరుదయిన అయిదు గుణాలున్న మనిషిని చూపమంటే ఈ స్త్రీని తీసుకువచ్చావు?"

"ఆగ్రహించకండి ప్రభూ. ఈమె స్త్రీ అయిన మాట నిజం. స్త్రీ కాబట్టే మీరు చెప్పిన అన్ని గుణాలు ఈమెలో కలబోసి ఉన్నాయి!"

పాదుషా నొసలు ముడిచి ప్రశ్నించాడు.

"ఎలాగో చెప్పు"

"వినండి ప్రభూ! అత్తింట్లో ఉన్నప్పుడు ఆమె నోరయినా విప్పదు. అపుడు ఆమె కన్నా అణకువ, వినయ విధేయతలు గల మనిషి ఎవ్వరూ ఉండరు. ఇక సిగ్గులేని మనిషంటారా?" అది కూడా ఆమే. పెళ్ళిళ్ళూ, విందులూ, వినోదాలు జరిగేటపుడు తోబుట్టువులు, తల్లిదండ్రులు, అత్తమామలు, బావలు, మరుదులు అందరూ ఉన్నా ఆ వేడుకలలో ఆమె శృంగార గీతాలు, జావళీలు పాడుతూ వాటికి అనుగుణంగా నర్తిస్తూ అందరినీ ఆనందింపజేస్తుంది. అందుకు సిగ్గుపడదు."

"మరి భయము, తెగువ, మొండితనం మాటో...?"

"భర్తతో ఉన్నప్పుడు రాత్రి చీకటిపడితే ఒంటరిగా గుమ్మంలోకి కూడా వెళ్ళదు. భర్తను తోడు తీసుకు వెళుతుంది. కాబట్టి అంతకన్నా పిరికి అంతకన్నా భయస్తులు ఉండరు. కానీ ఆమె ఎవరిమీద అయినా మరులుగొని ఉంటే మాత్రం, చేత ఏ ఆయుధమూ లేకుండా అమావాస్య నిశిరాత్రి కారుచీకట్లో అయినా కూడా పొలాలలో సంకేత స్థలానికి పోయి అతనిని కలవటానికి జంకదు. ఆ సమయంలో ఆమె చెప్పలేనంత

తెంపరి కూడా. భర్త, తల్లిదండ్రులు, అత్తమామలు ఎంత చెప్పినా, ఎన్ని విధాల భయపెట్టినా ఆమె ఆ సంబంధాన్ని వదులుకోదు. అప్పుడు ఆమె జగమొండి!

అత్తమామలకు సేవచేస్తూ కాపురం చక్కదిద్దుకోవడం, బిడ్డలను సాకి పెంచటంలో ఆమెకు భూదేవికి ఉన్నంత ఓర్పూ, సహనం ఉంటాయి. అవసర సమయాల్లో భర్తను, బిడ్డను కాపాడుకోటంకోసం తన ప్రాణాలనే అడ్డు వేస్తుంది అపుడు. అంతటి సాహసి, త్యాగశీల మరెవ్వరూ ఉండరు."

సభలో అక్బరుతో సహా అందరూ ఆపకుండా చప్పట్లు కొట్టారు. కొడుతూనే ఉన్నారు!...

"అహహ్హా, ఏం కతలు చెబతన్నార్రా, మీరు పెట్టిన ఆవకాయ ముద్దల కన్నా కొరివి పచ్చడి రుచి కన్నా బలే బలే బాగున్నాయిరా కతలు. మీ బుర్రలే బుర్రలు. వాటిలోంచి లేత బుర్ర గుంజులాంటి కతలు ఊరుతున్నాయ్, కానీంర్రా భడవలూ కానివ్వండి. ఇంకా యింకా చెప్పండి... నా కడుపుకు కతల ఆకలి తీరిందాక చెబుతూనే ఉండండి."

"అసలు ఆ గాడ్డి భీరుభల్‌గాడు ఎవడో, ఆడి సంగతేంటో చెప్పండిరా ముందు, అలాటోడు నిజంగా ఈ బూమ్మీద పుట్టాడా, ఒకనాడు నిజంగానే ఉండాడా. ఆ మాట చెప్పి నా కుతి తీర్చండి ముందు!"

"ఇప్పుడు అదే చెప్పబోతన్నాం బూతం బాబూ ఇనండి" అన్నాడు శెట్టి మధ్యలో కలిపించుకుని."

"అసలుకు బీర్బల్ అక్బరు ఆస్థానంలో మంత్రిగా పన్జేసిన ఒక చారిత్రక పురుషుడే! మహా చతురుడు, మాటకారి అంటారు."

"అక్బరు అనేవాడి ఆస్థానంలో ఈ భీరుబలే గాడు ఏం మంత్రిరా శెట్టీ?"

అక్బరు ఆస్థానంలో బీర్బల్ పని చక్రవర్తి మనసును ఎల్లప్పుడూ ఉల్లాసంగా, ఆహ్లాదంగా ఉంచటమూ, చతురులూ, ఛలోక్తులతో ఆయనను కడుపుబ్బా నవ్వించుతూ రోజువారీ పరిపాలన వత్తిళ్ళనించి చక్రవర్తి మనసును తేలికపరచటమే అతని పని అంటారు.

ఈ బీర్బల్ గురించి రెండు మూడు రకాల కథలు ప్రచారంలో ఉన్నాయి. బీర్బల్‌కు రాజా బీర్బల్ అనే ప్రస్తావనలు ఉన్నాయి. ఆయన చతురుకు, మాటకారితనానికి మెచ్చి అక్బరే స్వయంగా ఆయనకు 'రాజా' అనే బిరుదు ప్రసాదించాడు అని ఒక మాట. 'బిరుదు కాదు బీర్బల్ నిజంగానే ఒక రాజపుత్ర ప్రభువు' అని కొందరు అంటారు. అదీకాదు ఇదీ కాదు ఈ బీర్బల్ అసలు పేరు మహేశ్‌దాస్ అనీ, అక్బరు చక్రవర్తికి అడవిలో ఎదురయిన ఒక గోవుల కాపరి అని కూడా ఇంకొందరు చెబుతారు.

"అది ఎలా? ఆ కథ కూడా చెబుతాను వినండి..."

అక్బరు చక్రవర్తి మంచి వేటగాడూ, గుర్రపుస్వారీలో సాటిలేని మేటి కూడా.

ఓ రోజు కొద్దిమంది సహాయకులతో వేటకని బయలుదేరి రాజధాని వదిలి వేటకోసం అడవిలో చాలా దూరం వచ్చాడు. వేట సరదా తీరనే లేదు. అంతలో సాయంత్రం అయ్యింది. వెంట తెచ్చుకున్న నీరు, ఆహారం అయిపొయ్యాయి.

చక్రవర్తి బృందంలో అందరూ ఆకలి, దప్పికలతో అలసి ఉన్నారు. కాలు తీసి కాలు వేయలేని స్థితిలో



ఉన్నారు. ఇంతకీ జరిగింది. ఏమిటంటే వారు అడవిలో దారితప్పి రాజధానికి ఎటుపోవాలో తెలియక చాలా చాలా దూరాలే తిరిగారు. తిరిగి తిరిగి చివరికి మూడు బాటల కూడలి ఒక చోటికి చేరారు. అక్కడ ఆ మేలి రకం రహదారులు చూశాక వాళ్ళకి ప్రాణంలేచి వచ్చినట్లయ్యింది. 'అడవి నించి బయటపడ్డాం' అనే అనుకున్నారు.

"ఈ మూడు రోడ్లలోనూ ఒకటి తప్పక మనలను రాజధానికి చేర్చుతుంది. కాని అది ఏది?" అన్నాడు చక్రవర్తి.

అడుగుదాం అన్నా కనుచూపుమేర అడివే. వాళ్ళకి కూడా మనిషి జాడే కనిపించలేదు. ఎంతో తర్జన భర్జన తరువాత ఆ చోటుకి ఉత్తర, దక్షిణ, తూర్పు, పడమర దిశలు ఏవో మాత్రం తెలుసుకోగలిగారు. కాని రాజధానికి పోయే రహదారి ఏదో మాత్రం వారు తేల్చుకోలేక గందరగోళంలో ఉండిపోయారు.

అంతలో వాళ్ళకు దూరంగా పశువులను తోలుకు వస్తూ ఉన్న యువకుడు కనిపించాడు.

చక్రవర్తి గుర్రాన్ని వేగంగా నడిపించుకుంటూ ఆ యువకుడి దగ్గరగా పోయాడు.

"నేను ఈ దేశాన్ని ఏలే సామ్రాట్" అంటూ తనను పరిచయం చేసుకుని అడిగాడు.

"బాబూ, మాకు రాజధానికిపోయే దారి తెలియటం లేదు. వీటిలో ఏ బాట రాజధానికి పోతుంది?"

"అయ్యా చక్రవర్తిగారూ, రహదారి ఎప్పుడూ ఇక్కడ నేలమీదే ఉంటుంది. అది కదిలి ఎక్కడికీ పోదు.

ఆ సంగతి తమకు తెలియదా... కాని మీరు రాజధాని చేరుకోవాలీ అంటే మాత్రం ఇదుగో ఈ కుడివేపు బాటన వెళ్ళండి" అన్నాడు చమత్కారంగా.

అతని మాటలకు చక్రవర్తి పగలబడి నవ్వి "నిజం, నిజం, నువు సరిగానే చెప్పావు. ఇంతకీ ఇంత చురుకయిన వాడివి నీ పేరేమయ్యా?" అని అడిగాడు.

"మహేశ్‌దాస్" అంటూ అంతలోనే ఆగి, "అయ్యా తమరు చక్రవర్తిని అని చెప్పారు కాని, పేరు సెలవివ్వలేదు" అన్నాడు.

"నా పేరు అక్బర్" అంటూ తన వేలికున్న ఉంగరాలలో ఒకటి తీసి అతనికి ఇచ్చి "నేను భారత చక్రవర్తి అక్బర్‌ని. ఇది నా గుర్తు. నాకు నీలాటి చురుకయిన భయం ఎరుగని యువకులు కావాలి. నా దర్బారులో మంచి ఉద్యోగం ఇస్తాను రా! ఈ ఉంగరం చూపితే వెంటనే మా సమక్షానికి తీసుకువస్తారు. వచ్చి కలువు" అన్నాడు.

అక్బర్ ఆ రోజు అలా దారీతెన్ను తెలియని అడవిలో మణిపూస వంటి బీర్బల్‌ను కనుగొన్నాడు. మొదటి కలయికతోనే బీర్బల్ మేధాశక్తిని, వాక్చాతుర్యాన్ని, సామర్థ్యాన్ని గుర్తించగలిగిన అక్బర్ భారతదేశ చరిత్రలో పేరొందిన చక్రవర్తులలో ఎన్నదగినవాడు.

జడలభూతం గుర్రుగా చూస్తూ అంది.

"ఆపండెహె మీరూ, మీ చక్రవర్తి గొప్పలూను. నాకు కథలు చెప్పిచావండి అంటే సొల్లు చెబుతారేంటి... సాయంకాలం కావటానికి ఇంకా బోల్డు సమయం ఉంది. ఈలోగా ఆ భీరుబలుడుగాడి కథలూ ఆ తరువాత తొలిఝాముకు అంతా యిందాక అన్నారే, ఆ కొంటె కోణంగి ఎవడో వాడి కతలూ చెప్పి బతికిపోండి..."

"చిత్తం భూతం బాబూ, అట్లాగే. ముందుగా బీర్బల్ కథలు యినండి. నసీరుద్దీన్ కతలు ఆ తరవాత..." అన్నాడు సుబ్బయ్యశెట్టి!

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Kathalu+Tine+Jadala+Bhutam**

* * *